**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

**RAJADHANI VARTALU**


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 178, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 బుధవారం, 13-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


## ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే : సుప్రీం కోర్టు



**రాజధాని వార్తలు, డెస్క్:** జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా రద్దు నిర్ణయాన్ని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల సుప్రీం ధర్మాసనం ఏకగ్రీవంగా సమర్ధించింది. చీఫ్
జస్టిస్ డీఐ చంద్రచూడ్ నేతృత్వంలో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈరోజు తీర్పును ప్రకటించింది.

ఆర్టికల్ 370 అన్నది కశ్మీర్‌లోని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అప్పట్లో చేసిన తాత్కాలిక ఏర్పాటు మాత్రమేనని వ్యాఖ్యానించింది.
ఈ అధికరణంలోని అంశాలు కూడా అది తాత్కాలిక నిబంధన అనే సూచిస్తున్నాయని భారత ప్రధాన న్యాయమూర్తి అన్నారు.
జమ్ము-కశ్మీర్ అసెంబ్లీకి 2024 సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలను నిర్వహించేందుకు భారత ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తున్నామని సుప్రీం కోర్టు ప్రకటించింది.

కేంద్రం తీసుకునే ప్రతీ నిర్ణయం సవాలు చేయదగినది కాదని, అలా చేయడం వల్ల అస్థిరత, ఆందోళనలు పెరుగుతాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

ఆర్టికల్ 370ని రద్దు చేయడంపై వచ్చిన పిటిషన్లను విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం ఈరోజు తీర్పును ప్రకటిస్తూ, ఆర్టికల్ 1, ఆర్టికల్ 370ల ప్రకారం జమ్ముకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమేనని వ్యాఖ్యానించింది.
అంతేకాదు, భారతదేశంలో విలీనమైన తరువాత జమ్మూకశ్మీర్ అంతర్గత సార్వభౌమాధికారానికి సంబంధించిన అంశాలేవీ లేవని కూడా సుప్రీం కోర్టు ప్రకటించింది.

సీజేఐ ఇంకా ఏమన్నారంటే, "ఆర్టికల్ 370ని తొలగించే హక్కు రాష్ట్రపతికి ఇప్పటికీ ఉంది. భారత రాజ్యాంగంలోని అన్ని నిబంధనలు జమ్ముకశ్మీర్‌కు వర్తిస్తాయి.
ఆర్టికల్ 370(3) ప్రకారం ఆర్టికల్ 370ని రద్దు చేసే హక్కు రాష్ట్రపతికి ఉంటుంది.

రాష్ట్రంలో అప్పట్లో యుద్ధ వాతావరణం ఉన్నందున తాత్కాలిక ఏర్పాటుగా ఆర్టికల్ 370ని తీసుకొచ్చారు" అని చెప్పారు.
ఏళ్లుగా వివిధ ఉత్తర్వుల్లో భారత రాజ్యాంగాన్నివర్తింపచేశారని సుప్రీం గుర్తు చేసింది. ఆర్టికల్ 370 రద్దు ఈ ప్రక్రియలో భాగమే అని వ్యాఖ్యానించింది. లడఖ్ ను విభజించాలనే నిర్ణయాన్ని కూడా సమర్థించింది.

ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తుల ద్వారా జరిగిన హింసను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ సంజయ్ కౌల్ సిఫారసు చేశారు.

### ఆర్టికల్ 370 అంటే ...

ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలో ఒక నిబంధన. దీనిద్వారా జమ్మూ కశ్మీర్‌కు భారత రాజ్యాంగం పరిమితంగా వర్తించింది.
భారతదేశం రాష్ట్రాల యూనియన్ అని చెప్పే ఆర్టికల్ 1 మినహా, జమ్మూ కశ్మీర్‌కు మరే ఇతర ఆర్టికల్ వర్తించదు. ఈ రాష్ట్రానికి ప్రత్యేక రాజ్యాంగం ఉంది.

రాజ్యాంగంలోని ఏదైనా భాగాన్ని, కొన్ని మార్పులతో రాష్ట్రానికి వర్తించేలా చేసే అధికారం భారత రాష్ట్రపతికి ఉంది. అయితే, దీనికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. జమ్ము-కశ్మీర్ కోసం రక్షణ, విదేశాంగ అంశాల్లో, కమ్యూనికేషన్ విషయంలో మాత్రమే పార్లమెంటుకు చట్టాలు చేసే హక్కు ఉంది.
అయితే, ఈ ఆర్టికల్ సవరణకు కూడా పరిమితులున్నాయి. జమ్మూ కశ్మీర్ రాజ్యాంగ సభ (పరిషత్తు) సమ్మతితో రాష్ట్రపతి మాత్రమే ఈ నిబంధనను సవరించగలరని పేర్కొంది.
జమ్మూ, కశ్మీర్ రాజ్యాంగ సభ 1951లో ఏర్పడిన 75 మంది సభ్యుల సంఘం, ఇది జమ్మూ కశ్మీర్ కోసం రాజ్యాంగాన్ని రూపొందించింది. 'భారత రాజ్యాంగ సభ' భారత రాజ్యాంగాన్ని రూపొందించింది.
రాష్ట్ర రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత అంటే 1956 నవంబర్ నుంచి 'జమ్మూ, కశ్మీర్ రాజ్యాంగ సభ' ఉనికిలో లేదు.
అయితే, కశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగం చేయాలనుకున్న బీజేపీకి ఈ ఆర్టికల్ అడ్డంకిగా మారింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, 35-ఏలను తొలగిస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించింది.

ఈ ఆర్టికల్ 35-%ూ%ను 1954లో రాజ్యాంగంలో చేర్చారు. ఇది జమ్మూ ,కశ్మీర్‌లోని శాశ్వత నివాసితులకు ప్రభుత్వ ఉద్యోగం, రాష్ట్రంలో ఆస్తులు కొనుగోలు చేయడం, నివసించడం కోసం ప్రత్యేక హక్కులను కల్పించింది.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ : ప్రధాని మోడీ



**రాజధాని వార్తలు, డెస్క్:** యువత తమ లక్ష్యాలపై గురిపెట్టి భారత్ ను 2047 నాటికి చెందిన దేశంగా మార్చాలని మోడీ పిలుపు ఇచ్చారు. విద్యాసంస్థలు, విద్యార్థులు వికసిత్ భారత్ కోసం కృషి చేయడానికి ఇదే సరైన సమయం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల అధిపతులు, వైస్ ఛాన్సలర్లు, ఉపాధ్యాయులు, గవర్నర్ల తో ఆయన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. 2047 నాటికి దేశానికి స్వతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుందని, నిర్ణీత సమయంలో మనం దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్నారు. అందుకోసం స్వాతంత్ర్య ఉద్యమం నుంచి స్ఫూర్తి పొందాలన్నారు.

భారత స్వాతంత్ర్యానికి ముందు సహాయ నిరాకరణ ఉద్యమం ,సామాజిక, విద్యా సంస్కరణలను ఆయన ప్రస్తావించారు. ఈ కాలంలో దేశ ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు విశ్వభారతి, గుజరాత్ విద్యాపీఠ్, నాగ్‌పూర్ యూనివర్శిటీ తదితర సంస్థలు ఏర్పాటయ్యాయన్నారు. స్వాతంత్ర్యం కోసం అంకితమైన యువత ఆ సమయంలో ఉనికిలోకి వచ్చిందన్నారు. వారి ప్రతి ప్రయత్నం స్వాతంత్ర్యమే లక్ష్యంగా సాగిందన్నారు. ప్రస్తుతం ప్రతి సంస్థ, వ్యక్తి వికసిత్ భారత్ కోసం పనిచేయాలన్నారు. మన లక్ష్యాలు, తీర్మానాలు అభివృద్ధి చెందిన భారతదేశానికి అనుగుణంగా ఉండాలన్నారు. భారత్‌ను వేగంగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు మార్గాలను అన్వేషించాలని, అందుకోసం నిర్దిష్ట రంగాలను గుర్తించాలని ఉపాధ్యాయులు, విశ్వవిద్యాలయాలను మోడీ కోరారు. పరీక్ష సమయం వెల్లడించాం.. కాబట్టి 24%7గా పనిచేయాలన్నారు.

25 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్సున్నవారు ఎక్కువగా ఉన్న దేశంగా భారత్ ను ప్రపంచం గుర్తించిందన్నారు. పని సామర్థ్యం ఉన్నమన దేశం నాయకుడిగా ఎదుగుతుందన్నారు.
యువత తమ భవిష్యత్ ను రూపొందించుకోవడంలో ఈ 25 ఏళ్లు కీలకంగా ఉంటాయన్నారు. కొత్త కుటుంబాలు, కొత్త సమాజాన్ని రూపొందించే వారంతా కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కొని పనిచేయాలన్నారు. ప్రభుత్వం ఒక్కటే పనిచేస్తే అభివృద్ధి పథంలో నడవలేమని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వంతో భాగస్వాములవ్వాలన్నారు.

పరిశోధకుల నుంచి ఎక్కువ ఆశిస్తున్నానని, దేశ రూపురేఖలను వారు మార్చగలరన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా రూరీపొందడానికి యువత నుంచి సూచనలు సలహాలు కోరుతున్నామన్నారు. ఇందుకోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని కోరారు.
వికసిత్ భారత్ కోసం ప్రత్యేక మైన పోర్టల్ MyGov ను రూపొందించాలని కోరారు. వాటిలో 10 మంచి సూచనలకు బహుమానం కూడా ఉంటుందని ప్రధాని మోడీ వెల్లడించారు.

## కౌలు రైతులను ఆదుకునేలా కేంద్ర పథకాలు ఉండాలి : ఎంపీ వల్లభనేని బాలశౌరి



**రాజధాని వార్తలు, డెస్క్:** కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి తీసుకొస్తున్న అన్ని పథకాలను భూమి ఉన్న రైతులకే కాకుండా.. కౌలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి కోరారు. సోమవారం జరిగిన లోక్‌సభలో ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 14.4 కోట్ల మంది రైతులు ఉండగా.. పిఎం కిసాన్ పథకం కింద కేవలం 8 కోట్ల మంది మాత్రమే వివిధ రుణాలు పొంది లబ్ధిపొందారని, మిగిలిన 6.4 కోట్ల మంది కౌలు రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరలేదన్నారు. ఇప్పటికైనా పీఎం కిసాన్ నిబంధనలను సడలించి కౌలు రైతులు కూడా లబ్ధిపొందేలా చట్టాలను సవరించాలని దీని ద్వారా వ్యవసాయం మీద ఆధారపడిన అనేక మంది చిన్న,సన్నకారు రైతులకు మేలు జరుగుతుందని ఎంపీ బాలశౌరి సూచించారు. అదేవిధంగా బ్యాంకులు కూడా ముందుకు వచ్చి కౌలు రైతులకు రుణాలు ఇస్తాయని ఎంపీ స్పష్టం చేశారు.

## సుప్రీంకోర్టు మెట్లెక్కిన మెహువా మొయిత్ర



**రాజధాని వార్తలు, డెస్క్:** లోక్ సభ నుంచి బహిష్కరణకు గురైన మెహువా మొయిత్ర సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఆమె అవినీతికి పాల్పడ్డాననడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు లేవన్నారు. నైతిక విలువల కమిటీకి తనను బహిష్కరించే అధికారం లేదని, ఎథిక్స్ కమిటీ హీరానందతో తనని క్రాస్ ఎగ్జామిన్ కూడా చేయలేదన్నారు. పార్లమెంటులో ఆదానీ గ్రూపును లక్ష్యం చేసుకొని ప్రశ్నలు అడిగేందుకు బిజినెస్ మేన్ దర్శన్ హీరానందాని నుంచి ఆమె పెద్దమొత్తంలో డబ్బు తీసుకున్నారని, అదే సమయంలో ఆమె పార్లమెంటరీ పోర్టల్ లాగిన్ ను బహిర్గతం చేశారని ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొంది. దీంతో అధికార బీజేపీ పార్లమెంటు నుంచి ఆమె బహిష్కరణకు అనుమతించిన విషయం తెలిసిందే.

## రెండో విడత-వైఎస్సార్ లా నేస్తం



● **యువ న్యాయవాదులకు తొలి 3 సంవత్సరాలు అండగా ఉంటూ, ఊతమిస్తూ... 2023-24 సంవత్సరానికి రెండో విడత-వైఎస్సార్ లా నేస్తం.**

**రాజధాని వార్తలు, అమరావతి:**
రాష్ట్రవ్యాప్తంగా 2,807 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 స్టైఫండ్ చొప్పున జూలై-డిసెంబరు 2023.. 6నెలలకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.30,000 ఇస్తూ... మొత్తం రూ.7,98,95,000ను క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసిన సీఎం శ్రీ వైయస్.జగన్.

ఈ రోజు దేవుడి దయతో మరోమంచి కార్యక్రమానికి ఇవాళ ఇక్కడ నుంచి శ్రీకారం చుడుతున్నాం. వరుసగా గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ లా నేస్తం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. లా పూర్తి చేసుకుని తమ వృత్తిలో తాము నిలబడే సమయంలో వారికి ప్రోత్సహకంగా ఉండేందుకు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తర్వాత వాళ్లందరికీ...నెలకు రూ.5వేలు స్టైఫండ్ చొప్పున, సంవత్సరానికి రూ.60 వేలు, మూడేళ్లకు రూ.1.80 లక్షలు ఇస్తూ.. వాళ్ల కాళ్లమీద వాళ్లు తోడుగా నిలబడేందుకు వారికి తోడుగా ఉండే మంచి కార్యక్రమం జరుగుతుంది.

మనం చేస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ఈ ఏడాదికి సంబంధించి రెండో విడతలో 2,807 మంది అడ్వొకేట్ చెల్లెమ్మలు, తమ్ముళ్లకు ఇవాళ మంచి చేస్తూ... దాదాపు 8 కోట్లు బటన్ నొక్కి ఒక్కొక్కరికి 30 వేల చొప్పన వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం.

ఈ నాలుగేళ్లలో మొత్తంగా వైఎస్సార్ లా నేస్తం ద్వారా 6,069 మంది జూనియర్ అడ్వొకేట్లకు మంచి చేస్తూ... మనందరి ప్రభుత్వం ఖర్చు చేసిన అమౌంట్ రూ.49.51 కోట్లు.
ఇది మంచి కార్యక్రమం. కారణం ఇటువంటి అడ్వొకేట్లకు వాళ్ల వృత్తిలో ఇనీషియల్ స్టేజ్‌లో నిలదొక్కుకొనేందుకు ప్రభుత్వం మంచి చేస్తూ అడుగులు ముందుకేస్తోంది.
ఈ కార్యక్రమం ద్వారా వాళ్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారు. ఆ తర్వాత ఇదే మంచిని జ్ఞాపకం ఉంచుకొని పేదవాళ్ల పట్ల వీళ్లు కూడా అదే ఔదార్యం చూపించే మంచి సంస్కృతికి మనం చేసే ఈ కార్యక్రమం మంచి ముందడుగు అవుతుంది.

అడ్వొకేట్లందరూ బాగుండాలని, వారి కోసం మనసారా ఆలోచనలు చేసి మంచి జరగాలని తపిస్తూ వాళ్ల కోసం వైయస్సార్ లా నేస్తమే కాకుండా రూ.100 కోట్లతో అడ్వొకేట్స్ వెల్ఫేర్ ట్రస్టును స్థాపించాం.

అడ్వొకేట్ జనరల్ ఆధ్వర్యంలో, లా సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ ఇద్దరినీ సభ్యులుగా ఆ ట్రస్టులో ఉంచుతూ రూ.100 కోట్లు కేటాయింపు చేశాం.

ఆ కేటాయింపు వల్ల కోవిడ్ సమయంలో వీళ్లందరికీ చాలా మంచి జరిగింది. కోవిడ్ సమయంలో ఆడ్వొకేట్‌లను ఆదుకునేందుకు ప్రభుత్వం తరపును వేగంగా అడుగులు పడ్డాయి. వీళ్లలో 643 మందికి కోవిడ్ సమయంలో వీళ్ల కుటుంబాలకు రూ.52 లక్షలు డబ్బులు ఇవ్వడం జరిగింది. ఆ టైంలో ఇబ్బందుల్లో ఉన్న అడ్వొకేట్స్‌ను ఆదుకుంటూ మరో 7,733 మందికి రూ.11.56 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది.

మరో 14,848 మంది అడ్వొకేట్లకు మెడిక్లెయిమ్ పాలసీ కింద మరో రూ.11.41 కోట్లు చెల్లించాం. అదే టైంలో దాదాపు రూ.25 కోట్లు ఈ ఫండ్ నుంచి అడ్వొకేట్ కమ్యూనిటీకి ఇచ్చి.. వారికి తోడుగా నిలబడగలిగాం.

ఇవన్నీ మనసు పెట్టి, వీరికి మంచి జరగాలని ఆలోచన చేసి ఇవ్వగలిగాం. నా పాదయాత్రలో నా దగ్గరకొచ్చి వీళ్లంతా వినపతిపత్రం ఇచ్చినప్పుడు మాట ఇచ్చాను. ఆ మేరకు వాళ్లందరికీ తోడుగా ఉంటూ ఈ నాలుగు సంవత్సరాలుగా అడుగులు వేశాం అని సంతోషంగా చెబుతున్నాను.

ఒక స్నేహితుడిగా, ఒక అన్నగా ప్రతి అడ్వొకేట్‌కు నా తరపున ఒకే ఒక రిక్వెస్ట్. కచ్చితంగా గుర్తుపెట్టుకోండి. ప్రభుత్వం ఏ రకంగా మీకు తోడుగా నిలబడుతోందో, జరిగిస్తున్న ఈ మంచిని.. పేద వాడి పక్షాన మీరు కూడా అంతే ఔదార్యం చూపిస్తూ, అంతే మంచి చేసే విషయంలో మానవతాదృక్పథం చూపించాల్సిందిగా ప్రతి అడ్వొకేట్ సోదరుడిని, చెల్లెమ్మను ప్రభుత్వం తరపున మీ అన్నగా, మీ అందరికీ మంచి స్నేహితుడిగా అభ్యర్థిస్తున్నాను.

దేవుడి దయతో మీ అందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ, ఇంకా మంచి చేసే అవకాశాలు, పరిస్థితులు రావాలని మనసారా ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను అని సీఎం తన ప్రసంగం ముగించారు.




రాజధాని వార్తలు

# విద్య ప్రాముఖ్యత

1) విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలను నేర్చుకోవడంలో సహాయపడే ప్రక్రియ

2) విద్య సమాజం యొక్క ఆలోచనలను మెరుగుపరుస్తుంది ఇంకా సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి సహాయపడుతుంది.

3) ఇది సమాజంలోని అసమానతలతో పోరాడడం ద్వారా దేశం యొక్క ఏకరీతి అభివృద్ధికి సహాయపడుతుంది.

4) బోధన, శిక్షణ , పరిశోధన కార్యకలాపాలు మొదలైన వివిధ పద్ధతుల ద్వారా మనం విద్యను పొందవచ్చు.

5) కథ చెప్పడం అనేది ఒక తరం నుండి మరొక తరానికి జ్ఞానాన్ని అందించడానికి సహాయపడే విద్యా విధానం.

6) గురుకులం అనేది ప్రాచీన భారతదేశంలోని విద్యావిధానం, విద్యార్థులు గురువుల వద్ద నివసించడం ద్వారా నేర్చుకునేవారు.

7) విద్యా హక్కు చట్టం విద్యను ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కుగా చేస్తుంది.

8) విద్య జీవనోపాధిని సంపాదించడానికి , మన ప్రాథమిక హక్కుల కోసం పోరాడటానికి సహాయపడుతుంది.

9) ధనిక ,పేదల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్య సహాయపడుతుంది.

10) ఆదాయాన్ని పెంచడం , పేదరికాన్ని తగ్గించడం ద్వారా ఆర్థికాభివృద్ధిలో విద్య కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

11) విద్య జ్ఞానాన్ని అందించడానికి, తార్కిక వైఖరిని పెంపొందించడానికి, వ్యక్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

12) విద్యావంతులైన పౌరులు ఉన్న దేశం ఎల్లప్పుడూ తార్కిక ఆలోచన ,అభిప్రాయాలు కలిగిన వ్యక్తులను కలిగి ఉంటుంది.

13) ప్రజాస్వామ్య దేశాలలో, సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుంది.

14) విద్య ఒక వ్యక్తి యొక్క భౌతిక, సామాజిక, మానసిక ,ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయపడుతుంది.

15) ఇది ఒక వ్యక్తి యొక్క సామాజిక ,నైతిక విలువలను కూడా మెరుగుపరుస్తుంది ఇంకా అతనిని మరింత సున్నితత్వం, సహనం, సహాయకారిగా మరియు సానుభూతి కలిగిస్తుంది.

16) ఇది కఠినమైన అభ్యాసం , అభివృద్ధి ద్వారా ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనను సవరించి, మెరుగుపరుస్తుంది.

17) విద్య పేదరికాన్ని నిర్మూలించడంలో , సమాజంలో సమానత్వం తీసుకురావడంలో సహాయపడుతుంది.

18) ఇది ఒక దేశ పౌరుల నిర్ణయాధికార సామర్థ్యాలకు మేధోపరమైన ఛానెల్‌ని అందించే మార్గం.

19) కళలు, సైన్స్, టెక్నాలజీ తదితర రంగాల్లో అభివృద్ధి కేవలం విద్య వల్లనే సాధ్యం

20) విద్య పిల్లలను భవిష్యత్తు కోసం సిద్ధం చేస్తుంది, తద్వారా వారు అభివృద్ధికి దోహదపడతారు.

# ఆపన్న హస్తం ...

- **ఆర్థిక సాయం కొరకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం కోరిన వెంటనే మానవత్వంతో స్పందించి ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన ముఖ్యమంత్రి**

- ఇరువురికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించిన జిల్లా యంత్రాంగం

వాకాడు : మిచౌంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్ట పోయిన బాధితులతో ముఖాముఖి కార్యక్రమంలో శుక్రవారం తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం పర్యటనలో ముఖ్యమంత్రిని ఆర్థిక సాయం కోరిన ఇరువురు మహిళలకు వెంటనే మానవత్వంతో స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ను ఆదేశించగా ఇరువురికి లక్ష చొప్పున జిల్లా యంత్రాంగం తరపున ఆర్థిక సాయం అందించిన తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డి కే బాలాజీ. ఆర్థిక సాయం అందిన వారిలో

1) పి.రమణమ్మ 51సం. లు, %ఎ/శీ% లేట్ గోపాలయ్య కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా సత్వరమే స్పందించిన సిఎం గారు తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డిని ఆర్థిక సాయాన్ని అందచేయాలని ఆదేశించారు.

2. ఐ. కవిత D/o లేట్ భాస్కర్ కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని గౌ.ముఖ్యమంత్రి కి విన్నవించగా సిఎం గారు తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ డికే బాలాజి సదరు ఇరువురు మహిళలకు లక్ష రూపాయల వంతున చెక్కులను అందచేశారు.

ఎంటీఎంసీ కార్పొరేషన్ లో జనన-మరణ ధృవీకరణ పత్రాల కోసం ముప్ప తిప్పలు.

- కొర్రీలతో కాలయాపన

-దరఖాస్తులో తప్పులు ఉన్నాయని.... సైట్ పని చేయడంలేదని తరచూ సమాధానం చెప్పి దరఖాస్తు దారులను కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది.

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699

# మోడీని - రాహుల్

**రాజధాని వార్తలు, డెస్క్:** రాహుల్ గాంధీ నాయకత్వ పాత్ర పోషించినప్పుడల్లా కాంగ్రెస్ పార్టీ తక్కువ విజయాలు, ఎక్కువ అపజయాలు చూసింది. మరో ఆరు నెలల్లో 2024 లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. మరి రాహుల్ గాంధీ, మోడీని ఛాలెంజ్ చేయగలుగుతారా?

దీనిపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడు. తన పాత్ర ఏమిటనేది రాహులే నిర్ణయించుకోవాలన్నారు.

" 2024లో ఇండియా కూటమికి తానే ముఖచిత్రంగా ఉండాలా, లేక ప్రచారానికి పరిమితమవ్వాలా అనేది ఆయనే నిర్ణయించుకోవాలి. ఆయనేం చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నావనేది చాలా ముఖ్యం. అదేమిటో కూడా మనకు చెప్పాలి. 2019లో రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థా, కాదా అనే విషయంలో బోలెడంత గందరగోళం నడుస్తోందని' కార్యకర్తు చెబుతున్నారు.

తరువాత ఏం చేయాలనే విషయంపై కాంగ్రెస్ సమీక్షించుకోవాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మోడీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. రాహుల్ మరింత చురుకుగా ఉండాలి అని పార్టీ కోరుకుంటోంది.





"ఈ రోజు గురించి మాట్లాడుకుంటే ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ సమవుజ్జీ కారు. ఆయన నరేంద్ర మోడీని ఎదుర్కోవడం చాలా కష్టం. రేపు ఆయన నరేంద్ర మోదీకి పోటీ అవుతారో లేదో ఇప్పుడు చెప్పలేం. అలాగని నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమిని రాహుల్ ఓటమిగా చెప్పలేం. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కేసీఆర్ అహంకారం వల్ల వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్న తీరు బావుంది. ప్రజలు మార్పు కోరుకోగానే వెంటనే కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారు" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ ఇమేజ్‌ను మార్చివేసిందని విశ్లేషకులు నమ్ముతున్నారు. ఆయనను ఓ కష్టపడే, సీరియస్ రాజకీయ నాయకుడిగా ఈ యాత్ర మార్చివేసింది అని వారు చెప్పారు. ఆయన మోడీ ప్రభుత్వాన్ని అదానీ వ్యవహారం నుంచి చైనా వ్యవహారం దాకా ఇరకాటంలో పెట్టగలుగుతున్నారు.

ఈ మధ్యలో కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకల్లో గెలిచింది. ఇండియా కూటమి ఏర్పాటైంది. ఈ కూటమి సమావేశంలో ప్రతిపక్ష నేతలు కూడా రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించింది.

దీన్నిబట్టి చూస్తే రాహుల్ గాంధీ స్థాయి క్రమంగా పెరుగుతోంది. కానీ హిందీ బెల్ట్‌లోని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా దెబ్బతింది. ఇది రాహుల్ గాంధీ స్థాయికి పెద్ద దెబ్బ. ఇప్పుడు వారి ప్రణాళికను సరికొత్తగా రచించుకోవాల్సిన అవసరం ఉంది అని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారు.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

మంగళగిరి: నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 22,23, తేదీల్లో నిర్వహించనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అధికారులకు సూచించారు. మంగళవారం దిగువ సన్నిధి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థాన ఆవరణలో ముక్కోటి ఏకాదశి వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించి అనంతరం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేదీన స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థానికి రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఎగువ, దిగువ సన్నిధిల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో తాత్కాలిక క్లాక్ రూమ్ లతో పాటు యూపీహెచ్ వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అవసరమైన మేరకు తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడాలన్నారు. స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు చాలినన్ని క్యూలైన్లతో పాటు దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు.

## రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి - రాష్ట్ర హోంమంత్రి

కొవ్వూరు: కరోనా సమయంలో లాక్ డౌన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ ను విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్ లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయవలసిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలుపుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు.

సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హోంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలపురం మొత్తం మూడు నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్ డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే పునరుద్ధరించారని.. మరో 9 రైళ్లను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరులో పునరుద్ధరించాల్సిన రైళ్ల జాబితాను అందజేశారు.

పునరుద్ధరించాల్సిన రైళ్లలో విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు తిరిగే రైళ్లున్నాయి. తిరుమల ఎక్స్ ప్రెస్ (17488, 17487), సర్కార్ ఎక్స్ ప్రెస్ (17644, 17643), బొకారో ఎక్స్ ప్రెస్ (13351, 13352), కాకినాడ-తిరుపతి ఎక్స్ ప్రెస్ (17250, 17249), సింహాద్రి ఎక్స్ ప్రెస్ (17240, 17239), తిరుపతి-పూరి ఎక్స్ ప్రెస్ (17479, 17480), మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (17220, 17219), రాయగడ-గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244, 17243), బిలాస్ పూర్ ఎక్స్ ప్రెస్ (17482, 17481) రైళ్లకు కొవ్వూరు రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా పునరుద్ధరించాలని హోంమంత్రి అందజేసిన లేఖలో పేర్కొన్నారు.

హోంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన

- మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధి పెదవడ్లపూడి లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లబ్ధిదారుల వద్ద నుంచి కిలో రూ.10/-చొప్పున కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని పెదవడ్లపూడి మీదుగా రేపల్లె చేపల చెరువులకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పక్కా సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ తన సిబ్బందితో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసారు. రేషన్ బియ్యం లోడు ఆటోను రూరల్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు

- జాతీయ రహదారులపై (హైవే లపై) దుమ్ము దూళితో తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు

- సరైన మెయింటినన్స్ లేకపోవటంతో ఈ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న వాహనఛోదకులు రోడ్డు టాక్స్ రూపంలో వసుళ్ళలో ముందుండే రోడ్డు రవాణా శాఖ అధికారుల కళ్ళకు ఇవి కనిపించటం లేదా ?

- కళ్ళల్లో దుమ్ము పడిన సమయంలో ఏదైనా జరిగితే ఆ వాహన దారుల కుటుంబ సభ్యుల బాగోగులు ఈ పనిచేయని అధికారులు, టోల్ ఫీ వసూళ్ళ రాజాలు చూస్తారా అంటు ప్రశ్నిస్తున్నారు

- పద్దతి మార్చుకోక పోతే ఇలాగే ఉండి ఏదైనా ప్రమాదం జరిగితే సదరు శాఖ లపై, టోల్ టీ వసూలు చేసే వారిపై ప్రత్యక్ష ఆందోళనతో పాటు హైకోర్టు ను ఆశ్రయింస్తామంటు హెచ్చరిస్తున్న తాడేపల్లి, మంగళగిరి ద్వీ చక్ర వాహనదారులు పోలీస్ శాఖ అధికారులు కూడా సదరు భాద్యులపై ఉక్కుపాదం మోపాలని ప్రార్థిస్తున్నారు. లేని పక్షంలో వారిని కూడా భాద్యులను చేసేందుకు ఉమ్మడి కార్యాచరణ చేస్తామంటున్నారు



## తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ వెలుగులు

**రాజధాని వార్తలు, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ లైట్లు వెలగబోతున్నాయి. సుమారు 6,490 ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల్లో సోలార్ కనెక్షన్లు ఇవ్వబోతున్నారు. ఇందుకోసం విద్యాశాఖ అనుమతులిచ్చింది. జిల్లాపరిషత్, మండల పరిషత్ , మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాల్లో సోలార్ ప్యానెళ్లను అమర్చుతారు.

ఇందుకోసం 2023-24 సంవత్సరానికి గాను గ్రామీణాభివద్ధి కోసం నాబార్డ్ నుంచి రూ.289.25 కోట్లను రుణంగా తీసుకుంటోంది. మోడల్, కేంద్రీయ విద్యాలయాల్లో 10 కిలోవాట్లు, జెడ్పీహెచ్, ఎంపీపీ స్కూళ్లలో 5 కిలోవాట్ల సోలార్ జనరేటింగ్ పానెళ్లను అమర్చుతారు. కిలోవాట్ సౌరవిద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సుమారు రూ. 1 లక్ష ఖర్చవుతుందని అంచనా వేశారు. పాఠశాలలు ఉపయోగించుకోగా, మిగిలిన విద్యుత్ ను డిస్కంలకు అమ్ముతారు.

బీఆర్ ఎస్ ప్రభుత్వం మన ఊరు- మన బడి కార్యక్రమం నిర్వహించింది. దీనిలో భాగంగా 11 జిల్లాల్లోని 1,521 స్కూళ్లలో 2 కిలోవాట్ల సోలార్ ప్యానెళ్లను రూ. 32 కోట్లతో ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అవి 3,072కిలోవాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో తెలంగాణలో విద్యుత్ బిల్లులు 50 శాతం తగ్గే అవకాశం ఉంది.

## MCRHRD సీఎం క్యాంపు ఆఫీసు కానుందా... ?

మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ లోని వివేకానంద బ్లాక్ ను సీఎం క్యాంపు ఆఫీసుగా చేసుకునే అవకాశం ఎంత వరకు ఉందో త్వరలో తెలియనుంది. 30 ఎకరాల్లో విస్తరించిన ఈ భవనాల్లో మంజీర, గోదావరి, వివేకానంద బ్లాకులు ఉన్నాయి. ప్రస్తుతం వివేకానంద బ్లాకును యోగా క్లాసులు, జిమ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ బ్లాకును పంచాయతీ రాజ్ , రూరల్ డెవలప్ మెంట్ మంత్రి సీతక్క, సీనియర్ అధికారులతో కలసి సందర్శించారు. ఇందులో రెండు ఫ్లోర్లు పెద్ద హాల్స్ , రూములు ఉన్నాయి. క్యాంపు ఆఫీసుగా వినియోగించుకునేందుకు సాధ్యాసాధ్యాలను, మరీ ముఖ్యంగా సెక్యూరిటీ పై అభిప్రాయాలను తెలపాల్సిందిగా ఆయన అధికారులను కోరారు. జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మతల్లి గుడికి దగ్గరగా ఉన్న ఆయన సొంత ఇంటికి కూడా %వీజ=ు=ణ% దగ్గరగా ఉండటం ఒక కారణం. ఈ భవనం పక్కనే మెగాస్టార్ చిరంజీవి ఇల్లు కూడా ఉంది.

rajadhanivartalu.com
9440662699
క్లుప్తంగా మీ కోసం...

## రాయచోటి సీఐపై దాడిని ఖండిస్తున్నాం..

రాయచోటి సీఐపై దాడిని ఖండిస్తున్నాం.. వారికి అండగా నిలిచినవారిపై చర్యలు తీసుకోవాలి

- గతంలో పోలీసులు రౌడీలను కొట్టేవారు, ఇప్పుడు రౌడీలే పోలీసులను కొడుతున్నారు

- చేతులు ముడుచుకు కూర్చున్న రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం స్పందించాలి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

రాయచోటి సీఐపై దాడిని ఖండిస్తున్నామని, వారికి అండగా నిలిచినవారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తెలిపారు.

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడిన మాటలు

రాష్ట్రంలో పోలీసుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది

రాష్ట్రంలో పోలీసుల పరిస్థితి చాలా దయనీయంగా మారింది. పాలు పోసి పెంచిన పాము, వారినే కాటేసినట్లు పోలీసుల దుస్థితి ఉంది. గతంలో పోలీసులు రౌడీలను కొట్టేవారు, ఇప్పుడు రౌడీలే పోలీసులను కొడుతున్నారు. రాయచోటి ఇన్స్ పెక్టర్ అనిల్‌ని వైసీపీ నాయకులు చితకబాదితే రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఏం చేస్తోంది? గతంలో ప్రతిపక్షాలమీద మీసం మెలేసి తొడగొట్టిన అసోసియేషన్, ప్రస్తుతం పోలీసులనే కొడుతుంటే ఏంచేస్తోంది? అధికార పార్టీవారితో గొడవలెందుకని సీఐ అనిల్ ని పోలీసు పైఅధికారులు సర్ది చెప్పడం అమానుషం, బాధాకరం. ఆ పైఅధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. సీఐకి కొడుతున్నారని, రక్షించండని సీఐ అనిల్ భార్య శ్వేత 100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయమడగడం ఈ ప్రభుత్వానికి చాలా సిగ్గుచేటు. ఈ విషయంపై సీఎం, హెూంమంత్రి సమాధానం చెప్పాలి. పోలీసులకే రక్షణ లేకపోతే ఇక రాష్ట్రంలో సామాన్యులకు రక్షణేది?

# యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు...

■ **యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తైన సందర్భంగా టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం వివరాలు :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్య దర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ శాసనమండలి చైర్మన్ శ్రీ షరీఫ్, ఎమ్మెల్సీ శ్రీ అశోక్ బాబు, టీడీపీ జాతీయ అధికారప్రతినిధి గురజాల మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ శ్రీ దారపనేని నరేంద్ర, టీడీపీ నేతలు బొద్దులూరి వెంకటేశ్వరరావు, కట్టా జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, ధారు నాయక్ , పాతర్ల రమేష్, హసన్ బాషా, దేవినేని శంకర్ నాయుడు మరియు తెలుగు యువత సభ్యులు గద్దె సుశీల్, పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరాం, వర్ధన్, బసవయ్య అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రలో పరిణితితో కూడిన లోకేశ్ రాజకీయం కనిపిస్తోంది : బుచ్చయ్య చౌదరి

“నారా లోకేశ్ యువగళం పాదయాత్ర అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. ప్రజా సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా, వారికి చేయూత అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, యువత, మహిళలు ఇలా అన్నివర్గాల వారు లోకేశ్ ను ఆదరిస్తున్నారు. నేటితో యువగళం పాదయాత్ర 3వేల కిలోమీ టర్లు పూర్తైంది. ఈ ప్రభుత్వం చంద్రబాబు నాయుడిపై పెట్టిన తప్పుడు కేసుల వల్ల పాదయాత్రకు మధ్యలో విరామం వచ్చింది. పరిణితితో కూడిన రాజకీయం లోకేశ్ పాదయాత్రలో కనిపిస్తోంది. ఎండావాన లెక్కచేయకుండా, రాత్రిపగలు తేడా లేకుండా, తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా లోకేశ్ ముందుకు సాగుతున్నారు. లోకేశ్ నాయకత్వంలో యువతకు పార్టీలో అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ అరాచక ఆటవిక పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కు వెళ్లింది. భారతదేశంలో ఎక్కడా లేనంత అవినీతి ఈ రాష్ట్రంలో ఉంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ అస మర్థ పాలన వల్ల జరిగిన నష్టమే ఎక్కువ. ఈ ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం, ప్రజల జీవితాలు అంధకారమయ్యాయి. వీటన్నింటికి పరిష్కారం టీడీపీ అధికా రంలోకి రావడమే. టీడీపీ రాగానే ఒకనిర్దిష్టమైన లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిస్తూనే అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుంది.” అని బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే ఏంచేస్తుందనే భరోసా యువగళం ద్వారా ప్రజలకు దొరికింది : మొహమ్మద్ షరీఫ్

“యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. ఎప్పుడూ లేని విధంగా లోకేశ్ అవలీలగా పాదయాత్ర చేస్తున్నారు. అన్ని సామాజికవర్గాలతో సమావేశమవుతూ వారి సాదక బాధకాలు తెలుసుకుంటున్నారు. అలానే భవిష్యత్ లో ఏం చేస్తామో చెబుతూ వారికి అండగా నిలుస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఏంచేస్తుందనే భరోసా యువగళం ద్వారా ప్రజలకు దొరికింది. నారా లోకేశ్ టీడీపీని 30, 40 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లేలా స్థిరమైన నాయకుడిగా ఎదిగారు. భవిష్యత్ లో టీడీపీని ఎదుర్కోలేకనే ఈ ప్రభుత్వం చంద్రబాబునాయుడిని అన్యాయంగా జైల్లోపెట్టింది. అలానే యువగళం పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించింది. ప్రజల మద్ధతు తో గెలవలేమని తెలిసే .. వైసీపీ దొంగఓట్లను నమ్ముకుంది. భవిష్యత్ లో డబ్బు, రౌడీయిజంతో పోలింగ్ బూత్ లు ఆక్రమించి గెలవాలనే దురాలోచన చేస్తోంది. వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది.” అని షరీఫ్ చెప్పారు.

పాదయాత్ర పూర్తయ్యాక లోకేశ్ అసలు సినిమా మొదలెడతారు : నాగ శ్రవణ్ (తెలుగుయువత నేత)


“ లోకేశ్ యువత తరుపున తన గొంతు వినిపించడానికి పాదయాత్ర చేపడితే ఈ ప్రభుత్వం ఆయన్ని అనేక ఇబ్బందులు పెట్టింది. ఆఖరికి నిలవడకుండా చేయడానికి స్టూళ్లు కూడా లాక్కున్నారు, మాట్లాడకుండా మైక్ లాక్కున్నారు. ఎన్ని చేసినా లోకేశ్ వెనకడుగు వేయలేదు. 220 రోజులుగా లోకేశ్ సారథ్యంలో యువత ఆయన వెన్నంటే నడిచింది. జగన్ రెడ్డిని ప్రశ్నించడంలో ముందు ఉంటోంది. ప్రజల్లో తిరిగి లోకేశ్ కొత్త విషయాలు నేర్చుకున్నారు. పాదయాత్ర పూర్తయ్యాక లోకేశ్ అసలు సినిమా మొదలుపెడతారు.” అని శ్రవణ్ చెప్పారు.

వైసీపీ దాడుల్లో సామాన్య ప్రజలే కాదు పోలీసులు కూడా బాధితులే


వైసీపీ దాడుల్లో సామాన్య ప్రజలే కాదు పోలీసులు కూడా బాధితులే. రాయచోటి సీఐ అనిల్ కుమార్ పై దాడి ని ఖండిస్తున్నాం.. దాడిచేసిన దుండగులు, వారికి అండగా నిలిచిన అధికారులపై వెంటనే తప్పక చర్యలు తీసుకోవాలి. వైసీపీ గూండాల దాడి నుంచి తమను ఎవరు కాపాడుతారని కడప ప్రజలు మదనపడుతున్నారు. కడప జిల్లా రాయచోటి సీఐ అనిల్ కుమార్ ను వైసీపీ నాయకులు తన్ని, తరిమి కొట్టడం అతి దారుణం. వైసీపీ నాయకులు సీఐని అతి దారుణంగా కాళ్లు, చేతులతో చితకబాదడం అమానుషం. కృష్ణలంక పీఎస్ లో వైసీపీ నాయకుడు హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ను కొడితే దిక్కులేకుండా పోయింది. వట్టిచెరుకూరు ఎస్ ఐని సినిమా స్టయిల్ లో చుట్టుముట్టి కొడితే రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఏం చేసింది? హిందూపురం టు టౌన్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ ను కొట్టినా కాపాడేవారు లేకపోయారు. పెన్నా నది నుంచి ఇసుకను తరలిస్తుంటే అదుపు చేయడానికి వెళ్లిన సిఐ పై దాడి జరిగితే పోలీసు అధికారుల సంఘం చేతులు ముడుచుకు కూర్చుంది. పల్నాడులో ఓ కానిస్టేబుల్ కు రక్తం కారేలా ముక్కు పగులగొట్టినా చర్యలు లేవు. అవుకు పోలీసులు నిందితులను అరెస్టు చేస్తే, ధర్మవరం నుంచి కొందరు వచ్చి పోలీసు స్టేషన్ పై దాడి చేసి నిందితుడిని తీసుకెళ్లిపోతే చర్యలు మాత్రం అంతంత మాత్రమే. విశాఖజిల్లా, మూకవరపాడులో అర్థరాత్రి వీరంగం సృష్టించిన బాపట్ల వైసీపీ ఎంపీ నందిగం సురేష్ బంధువులను పోలీసులు ఆపి ప్రశ్నించినందుకు ఎంపీ, అతని అనుచరులు కలిసి ఎస్ఐ, కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ పై దాడికి పాల్పడ్డారు. తిరుపతి, సూళ్లూరు పేట ఎస్ఐ రవిబాబు రికార్డుల్లో రౌడీ షీటర్లుగా ఉన్నవారిని స్టేషన్ కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అందులో భాగంగా రౌడీ షీటర్ అయిన మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు కళత్తూరు సునీల్ రెడ్డిని కూడా పిలిపించినందుకు అధికార పార్టీ నాయకుడు అయిన తనను ఇతర రౌడీ షీటర్ల తరహాలో పరిగణించడంతో సునీల్ రెడ్డి రెచ్చిపోయి ఎస్ఐతో వాగ్వాదానికి దిగి దాడి చేశాడు. శ్రీ సత్యసాయి జిల్లా, ముళ్లమోతుకపల్లిలో అకారణంగా వేణుగోపాల్ రెడ్డి అనే కానిస్టేబుల్ పై వైస్ ఎంపీపీ వేదవతి భర్త నరసింహారెడ్డి అలియాస్ చంటి చేయిచేసుకున్నాడు. నందిగామలో టీడీపీ అధినేత రోడ్ షో నిర్వహిస్తుండగా వైసీపీ మూకల రాళ్ల దాడిలో ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుకి గాయాలయ్యాయి. సీఎం జగన్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఐ-ప్యాక్ కుట్రలో భాగంగానే యర్రగొండపాలెంలో చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేయించాడు దాడిలో ఎన్ఎస్జీ కమాండో కు గాయాలయ్యాయి. పెనుకొండ సర్కిల్‌లోని కేసులో భాగంగా ఓ పోలీసుస్టేషన్‌కు అధికారపార్టీకి చెందిన నాయకులను తీసకొచ్చారు. ఈ విషయం తెలుసుకుని కొందరు వైసీపీ పార్టీ అధికారులు స్టేషన్‌లో ఉన్న కానిస్టేబుల్ పై దాడిచేశారు. విషయం బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచారు. సోషల్ మీడియాలో జడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మీపై అసభ్యకర పోస్టులు పెట్టారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికార పార్టీకి చెందిన యూట్యూబర్ సుధాకర్ రెడ్డిని అరెస్టు చేసి తీసుకెళ్తున్న సమయంలో పోలీసు వాహనాన్ని వెంబడించి ఎస్సైని కొట్టుకుంటూ అవుకు నుంచి ధర్మవరం వరకు తీసుకొచ్చారు. రాజేంద్రనాథ్ రెడ్డి తన డీజీపీ స్థాయిని కేవలం నేమ్ ప్లేట్ కు మాత్రమే పరిమితం చేసి ఆత్మవంచన చేసుకుని డ్యూటీ చేస్తున్నారనే విషయం ప్రతిపక్షంగా మేము కాదు...యావత్ పోలీసు శాఖ బహిరంగంగానే మాట్లాడుకుంటోంది. ఇలా సమాన్య ప్రజలకే కాదు పోలీసులకు సైతం వైసీపీ నాయకుల దాడులు, విధింపులు తప్పడంలేదు.

తప్పు చేసినవారు పోలీసులకు భయపడతారుగానీ వైసీపీ నాయకులు మాత్రం కాదు


తప్పు చేసినవారు పోలీసులకు భయపడతారుగానీ వైసీపీ నాయకులు మాత్రం కాదు. వైసీపీ నాయకుల దయా దాక్షిణ్యాల మీద పోలీసు వ్యవస్థ నడుస్తోందనిపిస్తోంది. ఎంత పెద్ద తప్పు చేసినా పల్లెత్తి మాట అనలేని స్థితిలో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఉంది. ఇందుకు పోలీసు వ్యవస్థలో ఉన్న కొందరు ఉన్నతాధికారులే కారణం. వీరు అధికారపార్టీకి తాబేదారులుగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ హయాంలో కానిస్టేబుల్ కొడుకుపై దాడి జరిగితే ఊరు ఊరంతా తిరగబడిన సంఘటనలున్నాయి. సీఐపై జరిగిన దాడి లాంటి తప్పులు మళ్లీ జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తప్పులు చేసినవారు ఎంతటివారైనా శిక్షిస్తామని పోలీసులు ముందుకు రావాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వివరించారు.



## డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!



మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డ్కెరెక్షన్‌లో నయనతార!



‘హనుమాన్’ ట్రైలర్ తేదీ వచ్చేసింది!

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426


Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan